ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓ ప్రియా.. మరుమల్లియ కన్నా తెల్లనిది

చిత్రం: మల్లెపూవు (1978)

పాడినవారు: బాలు

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

చేయి జారిన చెలియ మణిపూస నీవు

తిరిగి కంటికి కనబడితీవు గానీ

చూపు చూపున తొలినాటి శోకవన్నె రేపుచున్నావు..

ఎంతటి శాపమే!!

ChimataMusic.com

ఓ ప్రియా.. మరుమల్లియ కన్నా తెల్లనిది

మకరందం కన్నా తియ్యనిది

Patha Patala Parnasala

మరుమల్లియ కన్నా తెల్లనిది

మకరందం కన్నా తియ్యనిది

మన ప్రణయం అనుకుని మురిసితిని

అది విషమని చివరకు తెలిసినది

చరణం 1:

సఖియా ఆ ఆ ఆ..ఆ ఆ అ ఆ..

నీవెంతటి వంచన చేశావు.. సిరిసంపదకమ్ముడుపోయావు

నీవెంతటి వంచన చేశావు.. సిరిసంపదకమ్ముడుపోయావు

విడనాడుట నీకు సులభం..

విడనాడుట నీకు సులభం

నిను విడువదులే నా హృదయం

ఓ ప్రియా.. మరుమల్లియ కన్నా తెల్లనిది
మకరందం కన్నా తియ్యనిది
మన ప్రణయం అనుకుని మురిసితిని
అది విషమని చివరకు తెలిసినది

<u>చరణం 2:</u>

తొలిప్రేమకు ఫలితం కన్నీరు.. విరహానికి ఫలితం నిట్టూర్పు
తొలిప్రేమకు ఫలితం కన్నీరు.. విరహానికి ఫలితం నిట్టూర్పు
చెలి చేసిన గాయం మానదులే..
చెలి చేసిన గాయం మానదులే
చెలరేగే జ్వాల ఆరదులే

ఓ ప్రియా.. మరుమల్లియ కన్నా తెల్లనిది
మకరందం కన్నా తియ్యనిది
మన ప్రణయం అనుకుని మురిసితిని
అది విషమని చివరకు తెలిసినది
ఓ ఓ ఓఓఓ.. ప్రియా..

ChimataMusic.com
Patha Patala Parnasala